
RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
PUBLISHED FROM VISAKHAPATNAM
₹ : 5
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
Call : 9346960601
9866113513
సంపుటి : 11 సంచిక : 21 2017 జూన్ 16-30 పేజీలు : 8
దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో 11 వ. సంవత్సరం
CHRISTAVANAADU, P B NO. : 2, ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. WhatsApp : 8333012184
● www.christavanaadu.weebly.com ● www.christavanaadu.com ● www.facebook.com/christavanaadu
● christavanaadu@gmail.com ● christavanadu@gmail.com ● christavanaadu1@yahoo.co.in

**Living Word Theological College**
*Admissions are in progress*
Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433

Director : Dr.Dhana Raju Kota



## దేవుని గొర్రెపిల్ల

**(గత సంచిక తరువాయి)** క్రీస్తుకు పూర్వము దేవుడు ఏర్పరచుకొన్న జనాంగం ఇశ్రాయేలీయులు. వారిలో ప్రవక్తలనేర్పరిచి వారిద్వారా కొన్ని విధులను కట్టడలను ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చారని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. అందులో భాగమే బలి ఇచ్చుటన్నది. నిజంగా దేవుడు బలికోర్తాడా? అంటే కోరలేదనే చెప్పాలి. కాని మనుష్యుల కొరకు అనగా వారి పాపాలను పరిహరించుట కొరకు వారిచే ఆచరింపజేయుటకు ప్రవక్తలచే చెప్పబడిందే బలి. అది భవిష్యత్తులో ఏర్పాటు చేసి అమలుపర్చనైయున్న క్రీస్తు శిలువ మరణానికి సాదృశ్యం! అందువలనే యేసుక్రీస్తును గూర్చి పరిశుద్ధ గ్రంథంలో 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడింది. దేవుడు మనుష్యుల పాప ప్రాయశ్చిత్తార్థం ఏర్పాటు చేసుకొన్న బలిపశువే యేసు. అనగా 'దేవుని గొర్రెపిల్ల' యేసు అని లేఖనాలు చెప్పుటను 'గ్రహించుట' చాలా అవసరం. దేవుడు తన బిడ్డలమైన మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు మనపై తన కృపను వెల్లడి చేసేందుకు ఏర్పరిచిందే యేసు శిలువ మరణం. మనల్ని శిక్షించి మన పాపాల్ని యేసు మీద వేసి ఆయన్ని శిలువ కప్పగించెనని లేఖనాలు బయల్పరుస్తున్నాయి. తద్వారా మన హృదయాలు ఎంతో సంతోషిస్తూ దేవుని ప్రతిదినం మహిమపరచ బద్ధులమై యున్నాము. 2 లో

ఎదుగుదలకు రెండే మెట్లు.. ప్రశ్నించడం, తెలుసుకోవడం.
**- మహా టివి**



మన బట్టలు ఉతికి శుభ్రపరిచే చాకలి ఊళ్లో ఉన్నాడు గాని, మన బ్రతుకులను ఉతికే చాకలి లేడు. యేసుక్రీస్తు పరమ చాకలి.
**- అపొ.రంజిత్ ఓఫీర్**
హైద్రాబాద్




అందంగా లేదని అమ్మని, కోపంగా ఉన్నాడని నాన్నని ఎవరైనా వదిలేసుకుంటారా.
**- రవితేజ**
'నిప్పు' సినిమాలో



యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (రాంనగర్, హైద్రాబాద్) వ్యవస్థాపకులు, క్రీస్తునందు సహోదరి ***డా.జాయ్ చెరియన్ గారు*** తమ సేవా జీవితంలో 25 ఏండ్లు ముగించుకొని దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఎందరికో మాదిరిని చూపే జీవనంతో సంఘంలో, సమాజంలో మంచి సాక్ష్యాన్ని కలిగున్నారు. తమ సేవా జీవితంలో జరిగిన అనేక సంభవాలను వరుసగా ప్రతి మంగళవారం సంఘంలో అందరితో పంచుకుంటూ బలపరుస్తున్నారు. ఈ సందర్భాన వారికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. - సేవకులు, విశ్వాసులు. (తెలుగు రాష్ట్రాలు)

క్రీస్తునందు సహోదరి జాయ్ చెరియన్ గారి 25 ఏండ్ల సేవా జీవితంలో ముఖ్య ఘట్టాలు "ప్రత్యేక పేజీల్లో" 'క్రైస్తవనాడు' జులై పేపరులో చోటుచేసుకోనున్నాయి. చదవండి.. చదివించండి. అందుక్కారణం - యధార్థంగా సేవలో వాడబడుతున్న వారిని దేవుడేవిధంగా వాడుకుంటారోనన్నది తెలుసుకునేందుకు, తమ సేవలను మలచుకొనేందుకు మిగతా వారికి అదో అవకాశం కాగలదన్న అనేకుల కోరికే! - ఎడిటర్.


రెవ.ఎ.యం.అబ్రహాం

తెలంగాణలో హైద్రాబాద్, సంగారెడ్డి తదితర అనేక ప్రాంతాల్లో సేవ చేస్తున్న రెవ.ఎ.యం.అబ్రహాం గారు 'అపొస్తులుల కార్యములు', 'ప్రకటన గ్రంథం'పై రాసిన ఆశ్చర్యకర వివరణలు జులై నుంచి పాఠకులు చదువగలరు.. వాటిపై తమ స్పందనలూ తెలుపగలరు. - ఎడిటర్

## దేవుడు అన్యాయస్తుడు కాడు...

# ఆధ్యాత్మిక పరిపక్వత కావాలి!

దేవుడు ఎవరికీ అన్యాయము చేసేవాడుకాదు. అన్యాయము చేయటానికి ఆయన నరుడుకాదు. మన బాగోగులు క్షుణ్ణంగా ఎరిగినవాడు. మన జీవితాలలో ఏమి జరిగినా, ఏది చేసినా ఆయన మనమేలు కొరకే చేసారన్న అనుభవములోనికి విశ్వాసులు రావాలి. ఈ స్థాయికి రావటానికి ఆధ్యాత్మిక పరిపక్వత కావాలి. సాధారణంగా పరిస్థితులను బట్టి విశ్వాసులు కూడా మారుతుంటారు. ఇది మంచి అనుభవం కాదు. మనకు మేలు జరిగినప్పుడు దేవున్ని పొగిడి, స్తుతికూడికలు పెట్టి, కొంచెము కష్టము వచ్చినప్పుడు దేవునిపై అలిగి ఆయనకు దూరంగా జీవించడం విశ్వాసజీవితంలోని పసితనమును గుర్తుచేస్తుంది. పాలుత్రాగే అనుభవంలో నుండి, ఘన పదార్థాలు తినే అనుభవంలోనికి రావాలి. మన ఇంటిలో ఒక్కొక్క సమయంలో మన కోరికలకు వ్యతిరేకంగా కార్యాలు జరుగుతున్నప్పుడు దేవునిపై ఆయాసపడే దానికంటే - ఆ వ్యతిరేక పరిస్థితులకు కారణాలను అన్వేషించి సరిచేసుకోవడం మంచిది. అంతేకాని దేవునిపై అలిగి గుడికి మానివేయడం, బైబిల్ చదవడం మానివేయడం, ప్రార్థన చేయడం మానివేయడం మంచిదికాదు. ఆ యా సమయాల్లో దేవుని శిక్ష మనకు ఆశీర్వాదకరమని గ్రహించండి. దేవుని వాక్యమీవిధంగా సెలవిస్తోంది. హెబ్రీ 12:5-8 "నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము. ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుకకుము. ప్రభువు తాను ప్రేమించు వారిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించునని కుమారులతో సంభాషించునట్లు మీతో సంభాషించు ఆయన హెచ్చరికను మరచితిరి. శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు. దేవుడు కుమారులుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? కుమాళ్లయిన వారందరు శిక్షలో పాలుపొందుచున్నారు. మీరు పొందని యెడల దుర్బీజులేగాని కుమారులు కారు". కాబట్టి ఆ యా సమయాల్లో, మనకు జరిగే అననుకూల పరిస్థితుల్లో, క్రుంగిపోవద్దని మనవి చేస్తున్నాను.


డా. పి.జోషి, (హైద్రాబాద్)

(యేసు అనుచరులు పుస్తకంలో డా.పి.జోషి (హైద్రాబాద్) గారు రాసిన సంపాదకీయంలో కొంత భాగాన్ని ప్రభువు (వాక్యం) లో మరింత బలపడేందుకు మరోసారి మీకిలా అందించాం -ఎడిటర్.)

## డా.నిరీక్షణ కె.కంచర్ల "సమాలోచన" అంశాలు.. ఇప్పటి క్రైస్తవంలో కనబడే నిజాలు!

5లో






## పుట్టా సురేంద్రబాబుతో డిబేట్ చేయను

- ఓఫీర్

2లో

## ఆస్తుల పోరాటంలో డా.కె.ఎ.పాల్‌దే పైచేయి!

4లో





## ఎస్.విజయప్రసాద్ రెడ్డి తిట్లదండకం!

6లో

# బాప్టిస్ట్ ఆస్తులు.. తిష్ఠ వేసుక్కూర్చున్న సేవకులు?

- బాప్టిస్ట్ ఆస్తులను కుటుంబ ఆస్తుల్లా మార్చుకున్న వైనం!
- తరం నుంచి తరానికి వంశపారంపర్య ఆస్తుల్లా వాడుకొంటూ.. వీలుంటే అమ్ముకొంటూ.. విలాసాలు వెలగవెడుతున్న నైజం!
- పరిశుద్ధగ్రంథ ప్రబోధకులం మేమే అన్నట్లు అతిశయమొకటి!
- పెండ్లి, చావు తదితర కార్యక్రమాల్లో 'హైందవ ముహూర్తాలకే.. రోజులకే ప్రాధాన్యత!!
- ఇలా ఇంకెన్నో చిత్ర విచిత్ర పోకడలుపోతున్న బాప్టిస్టులు?!

**బైబిల్ ( BIBLE ) అని అంటున్నారు అనేకులు! ఈ పిలుపు తప్పుకాదా?!**
(వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'లో)

**భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!**
విశ్వాసులూ ! మీ బోధకుని పరిస్థితేంటి?!
వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో -బ్రదర్ వైకెయార్

**(మొదటిపేజీ తరువాయి)** మన నిమిత్తం అంతటి శిక్షను భరించుటకు యేసు తన్నుతాను శిలువకు అప్పగించుకొన్న విధానమూ ఎంతో కీర్తించదగినదిగా, స్తోత్రార్హమైనదిగా ఉన్నది. అందుకు తండ్రియైన దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రములు. ఎందుకు దేవునికి, యేసుకీ మనపై అంత ప్రేమ? అని ఎవరైనా ఆలోచిస్తే... దేవుడు యేసుకే గాక మనందరికీ కూడా తండ్రియైన దేవుడు. కాబట్టి దైవాంశతో మానవునిగా లోకాన జన్మించి మనవలే శ్రమ పడిన యేసు దైవమానవుడు. మనకోసం ఎవరైనా ఏదైనా త్యాగం చేయగలరేమోగాని తమ ప్రాణాన్ని ధారబోయలేరన్నది ఎంతైనా నమ్మదగింది! అందుకు భిన్నంగా యేసు తన సహోదరులమైన మనకోసం తన ప్రాణం పెట్టారు. ఆయన తన శిష్యులకూ అదే వరవడి నేర్పారు.




ఆ శిష్యులు కూడా తమ బ్రతుకు కాలంలో దేవుడు తమచే వ్రాయించిన రచనల్లో అదే వ్రాసారు. తమ బ్రతుకుల్లో అదే చేసి చూపారు. ఆయా రచనల సంకలనంతో సంపూర్ణమైన దైవ గ్రంథంగా పరిశుద్ధ గ్రంథం ప్రతీ క్రైస్తవ కుటుంబాలచే కొనియాడబడుతుంది. కోట్లాదిమంది క్రైస్తవులచే పరిశుద్ధ గ్రంథం ప్రతిదినం బోధించ బడుతుంది. ప్రపంచంలో అత్యధికంగా ముద్రించ బడుతుంది. అత్యధికంగా అమ్మబడుతున్న పుస్తకాల్లో అగ్రతాంబూలం అందుకొంటుంది. ఇది నిత్యసత్యం. విశ్వవ్యాప్తంగా ఎందరో కక్షచేత, మిషచేత కూడా పరిశుద్ధ గ్రంథంను చదువుతున్నారు. ఏదైతేనేం అట్టివారి చేత కూడా చదివింపజేసుకుంటూ వారిచే తనకు వ్యతిరేకంగా అనేక పుస్తకాలను వ్రాయించుకుంటున్న పరిశుద్ధ గ్రంథం గొప్పతనాన్ని ఏమని వర్ణించగలం, ఎంతని వర్ణించగలం. అందుకు 'దేవునికి స్తోత్రము'. అట్టి గొప్పగ్రంథము పరిశుద్ధ గ్రంథంను కలిగియుండుట, తద్వారా దేవుని ఎరుగుట, క్రైస్తవులకున్న గొప్ప భాగ్యమనుట ఎంతమాత్రమూ అతిశయోక్తి కాదు. అట్టి గ్రంథాన్ని ధ్యానిస్తూ తామెరిగింది ఎరుగని అనేకులకు రాతల ద్వారా నోటిద్వారా బోధిస్తున్న క్రైస్తవులెంత ధన్యులో గదా! పరిశుద్ధ గ్రంథంలోనున్న గొప్ప సంగతేంటంటే ఎవర్నీ మతం మారమని చెప్పదు. మతం మార్చేవారిని, మారినవారిని కూడా ద్వేషిస్తుంది. నరకాగ్నికి అట్టివారు పాత్రులంటుంది.

'దేవుని గొర్రెపిల్ల' అని పరిశుద్ధ గ్రంథంలో చెప్పబడిన యేసుక్రీస్తుని గూర్చి కొన్ని లేఖన భాగాలను వరుసగా చదవండి.. గ్రహించండి. మీకు సమ్మతమైతే అనేకులకు తెలియపర్చండి. ఏ సందేహమైనా ఉంటే తప్పక సంప్రదించండి. 'దేవుని గొర్రెపిల్ల' అని వ్రాయబడిన లేఖనాన్నిపైన మీరు చదివారు. ఆ గొర్రెపిల్ల ఎలాంటి కార్యం మన కొరకు చేయనైయుందో కూడా ఆ లేఖన భాగంలోనే చూచారు. ఇక మన పాపాల్ని తానే విధంగా తీసివేసి మనల్ని పరిశుద్ధులుగా మార్చి దేవుని ఎదుట నిలబెడుతుందో కూడా లేఖనాలను బట్టియే గ్రహించుదాం.

యేసుక్రీస్తు శిలువ వేయబడకముందు నాటి పాలకుల ఎదుటకు తేబడ్డారు. అప్పటికే ఆయనెంతో ప్రసిద్ధి చెందిన వారైనా తనను గూర్చి పూర్వమే వ్రాయబడిన లేఖనాన్ని నెరవేర్చుటకు మౌనంగా ఉన్నారు. క్రీస్తు పుట్టుకకు సుమారు 750 సంవత్సరాలకు పూర్వమే యెషయా అను ప్రవక్తచే దేవుడు పలికించిన లేఖనం చదవండి.

**అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరవలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొర్రెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరవలేదు. ★**

**అన్యాయపు తీర్పు నొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమును బట్టి మొత్తబడెను గదా. సజీవుల భూమిలోనుండి అతడు కొట్టివేయబడెను. అయినను అతని తరమువారిలో ఈ సంగతి ఆలోచించిన వారెవరు? ★**

ప్రియమైన వారలారా! పై లేఖనం ఆసాంతం చదివారుగా! ఒక వ్యక్తిని గూర్చి అతడు పుట్టకపూర్వమే వ్రాయబడుట, పుట్టిన తర్వాత అతని జీవితంలో అవి నెరవేరుటన్నది కేవలం భూమిపై జీవించిన వారిలో ఒక యేసుక్రీస్తు వారి విషయంలోనే చూడగలం. ఇది మానవ చరిత్రలో ఓ అపూర్వ సంఘటన. పరిశీలిస్తూ పరిశోధిస్తున్న వారికెంతో ఆశ్చర్యం కల్గిస్తుందనుటలో అతిశయోక్తి ఏ మాత్రము లేదు. పైన లేఖనంలో చివర్లో వ్రాయబడినట్లు ఆలోచించువారు ఆ తరంలో ఎవరున్నారో లేదో తెలియదుగాని నేటి తరంలోనైనా యేసు చరిత్ర చదివి ఆలోచించువారు ఎందరుంటారు? అందరూ ఉండాలన్నదే మా ఆకాంక్ష. ఎందరివో చరిత్రలు వ్రాయబడ్డాయి. మరెందరివో రాస్తూనే ఉంటారు. వాటిలో ఎన్నో చదువుతూనే ఉంటున్నారు. ఆ విధంగానైనా మీరొక సారి యేసుని గూర్చి చదివి ఆలోచించాలని వేడుతున్నాం. ఆయనను గూర్చి వ్రాయబడినవి ఇలా ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని చదవాలని కోరుతున్నాను.

**నిశ్చయము అతడు అన్యాయమేమియు చేయలేదు. అతని నోట ఏ కపటమును లేదు. అతని నలుగగొట్టుటకు యెహోవాకు ఇష్టమాయెను.... అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థబలి చేయగా అతనికి సంతానము కలుగును.... యెహోవా (తండ్రియైన దేవుని) ఉద్దేశము అతనివలన సఫలమగును. అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందును. నీతిమంతుడైన నా సేవకుడు (దేవుని సేవకుడైన యేసు) జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానముచేత అనేకులను నిర్దోషులుగా చేయును. ఏలయనగా మరణము నొందినట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను.... అనేకుల పాపమును భరించుచు తిరుగుబాటు చేసినవారిని గూర్చి విజ్ఞాపనము చేసెను. ★**

యేసుక్రీస్తుని గూర్చి, ఆయన మానవులయెడల చేసిన బలినిగూర్చి వ్రాసినవి ఎంతో ఆశ్చర్యంగాను ఆలోచించే విధంగాను కన్పడతాయి. పై లేఖనభాగంలో మరణము పొందునట్లు తన ప్రాణము ధారపోసెను అని వ్రాయబడింది. పరిశుద్ధ గ్రంథంలో 'రక్తము దేహమునకు ప్రాణము' అని చెప్పబడింది. అందునుబట్టి యేసు తన ప్రాణం పెట్టారంటే తన రక్తం చిందించారని లేఖనాల్లోగల మర్మాన్ని ఎరగాలి. ఆయన 'గొర్రెపిల్ల' అని వర్ణింపబడుటను బట్టి పరిశుద్ధ గ్రంథంలో అనేకులను గూర్చి కూడా గొర్రెలనే వ్రాయబడింది. మనతో సమానుడై మన కష్టసుఖాలనెరిగి, గొర్రెలమని వర్ణించబడిన మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయు టకు 'దేవుని గొర్రెపిల్ల'గా వచ్చిన యేసుక్రీస్తు చరిత్ర అత్యంత ప్రాముఖ్యమైనది. కాబట్టే చరిత్రనే (కాలాన్నే) తన పేరున క్రీస్తుపూర్వం, క్రీస్తుశకంగా విభజించుకున్నట్లు చూస్తున్నాం. అట్టి ధన్యత ఎందరికొస్తుంది. ఆలోచించండి! ఎవ్వరికీ రాదు!! శకపురుషునిగా ఒక్కర్నే కొలమానంగా తీసుకోగలం. అనేకుల్ని తీసుకొనుట అసాధ్యం?! ఎమంటారు.

**రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును. ★**

పరిశుద్ధ గ్రంథంనందుగల పై లేఖనాన్ని యేసు తన శరీరమందు శిలువపై నెరవేర్చి సకలమానవులకొరకు ప్రాయశ్చిత్తం చేసారు. ఉచితంగా అనుగ్రహింపబడిన రక్షణను పొందకపోవుట న్యాయం కాదు.

**ఆయనే (యేసుక్రీస్తు) మన పాపములకు శాంతికరమైయున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు ★**

**యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము. ★**

అందరూ రక్షణ పొందాలనుట 'దేవునికిష్టం'. అట్టి 'దేవునికి స్తోత్రము'.

# పుట్టా సురేంద్రబాబుతో డిబేట్ చేయను

## మన దగ్గర యథార్థముంటే – ఓఫీర్

'హైందవ క్రైస్తవం' పుస్తకంలోగల డొల్లతనాన్ని ఎక్కడ ఎండగట్టేస్తారోనని పుట్టా సురేంద్రబాబుతో డిబేట్ చేయనంటున్నారు ఓఫీర్. హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్ తరపున సురేంద్రబాబు డిబేట్ చేస్తారని చర్చలో పాల్గొన్న స్వామీజీలు అంటే దానికి ఓఫీర్ ఒప్పట్లేదు. అందుక్కారణం – సురేంద్రబాబుకి వేదాలంటే నమ్మకం లేదు. అందుకే వేదాల్ని విశ్వసించే వారితోనే డిబేట్‌కు సిద్ధం అంటున్నారు ఓఫీర్! అందుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు వారి మధ్య జరిగాయి.



ఓఫీర్ రాసిన పుస్తకంలోనున్న విషయాలు తప్పంటూ నిరూపించడానికి హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్ సంస్థ ఎవర్ని నియమించుకుంటుదోనన్నది వారిష్టం. అది ఒకందుకు క్రైస్తవులకు అనుకూలమవచ్చు కూడాను అన్న అభిప్రాయాల్ని లేఖనాల్లో పట్టున్నవారు వెలిబుచ్చుతున్నారు. అయినా, తాను రాసిన పుస్తకంలో యథార్థముంటే ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. సాకులు వెతకాల్సిన అవసరమూలేదనీ వారంటున్నారు. మన దగ్గర యథార్థముంటే అటువైపు వాది ఎవరైతేనేం?

అదీ వేదాలను గౌరవించని వ్యక్తితో వాదన ఒకింత మేలేకదాయన్నది వాక్యాసక్తిపరుల భావన.

ఓఫీర్ తాను రాసిన పుస్తకంపై ఎవరితోనైనా వాదించవచ్చు. కాని, ఆయన వాదించరు.. వాదించలేరు! ఆ పుస్తకంలో ఆయనిచ్చిన వివరణలు తప్పని ఆ యా విషయాల్లో పరిజ్ఞానమున్న వారు ఇప్పటికే రుజువులతో సహా తమ చర్చాకార్యక్రమాల్లో వివరించారు. వివరిస్తూనే ఉన్నారు. ఆ సంగతి బాగా అర్థమైంది కాబట్టే అలా డొంక తిరుగుడు వాదన నెత్తికెత్తుకున్నారు. సమాజం ఎదుట తను రాసింది తప్పులతడక అని నిరూపించబడుతుందన్న భయం ఓఫీరుకు పట్టుకుంది. అందునా వారు వాదనకు నిలబెట్టింది పుట్టా సురేంద్రబాబుని. ఇక ఓటమి తప్పదు. భంగపాటూ తప్పదని ఎరిగి, ఇటువంటి పసలేని వాదన ఓఫీర్ చేస్తున్నారని జరిగిన సంగతులను ఎరిగినవారంటున్నారు. ఓఫీర్ ఏం చేయనున్నారో వేచిచూడాల్సిందే!

# ఒప్పుకొన్న మన పాపములకు దేవుని క్రియ

1. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన పాపములను మనకు అంత దూరపరచును - కీర్తనలు 103:42.
2. మన పాపములను పాపము లేని క్రీస్తు మీద వేయుము - 2 కొరింథీ 5:21.
3. మన పాపములను హిమముకంటె తెల్లగా కడుగును - యెషయా 1:18
4. మన పాపము నుండి మనలను విడిపించును - రోమా 6:18
5. మరి ఎన్నడును వాటిని జ్ఞాపకము చేసికొనడు - యిర్మియా 31:34
6. వాటిని మంచు విడిపోవునట్లుగా విడగొట్టును - యెషయా 44:22
7. సముద్ర అగాధములో వాటిని పడవేయును - మీకా 7:19
8. ఆయన వీపు వెనుక వాటిని పడవేయును - యెషయా 38:17
9. మన పాపములను కప్పివేయును - 1పేతురు 4:8
10. మన పాపములను క్షమించును - 1యోహాను 1:9



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

## ఎవరైనా మీ బైబిలు లో తప్పులున్నాయంటే... తగు జవాబులతో వివరించి ఒప్పించాలి.. అంతేగాని మీ గ్రంథాల్లోనూ తప్పులున్నాయనుట

# భ్రష్టత్వానికి పరాకాష్ట!

మన కుటుంబీకుల ప్రవర్తనల్లో ఎవరైనా పొరబాట్లున్నట్లు భావించి మనకు తెలిపితే అవి సద్విమర్శలుగా స్వీకరించాలి. అందుకు తగ్గ వివరణతో ఆ యా ప్రవర్తనల్లో చెడు లేకుంటే లేదని చెప్పాలి. వారు అపోహపడ్డారని నిరూపించగలగాలి. అది సంస్కారుల లక్షణం. అంతేగాని వారిని పట్టుకొని మీలోను, మీ కుటుంబీకుల్లోను అంతకు మించిన పొరబాట్లున్నాయి అని ఎదురు చెప్పుట కుసంస్కారం. వారికి అది కోపోద్రేకాన్ని కల్గిస్తుందేగాని మనయెడల సద్భావం కల్గించదన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మనల్ని ప్రశ్నించిన ఎదుటివారిని చిరునవ్వుతో పలుకరించి మన కుటుంబ సాక్ష్యాన్ని నిరూపించుకొనుటే శ్రేయస్కరం. నిరూపించుటకు మన సాక్ష్యం లోకంలో బాగుండాలి. ఎప్పుడూ అలా ఆలోచించండి! హోలీ బైబిల్లో తప్పులున్నాయంటే వారు ప్రశ్నించే వాటిని విని తగు వివరణ ఇవ్వాలి. హోలీ బైబిల్లో వ్రాయబడి ప్రపంచానికి తెలియబడుతున్న తండ్రియైన దేవునిలోను, మన ప్రభువైన యేసుక్రీస్తులోను ఎటువంటి తప్పులు లేవుగా! వారి మహోన్నతత్వం వివరించుటకు సంకోచమెందుకు? పరిశుద్ధ గ్రంథం చదువని వారికి, చదివింది గ్రహించని వారికి అన్నీ సంకోచాలే. కాబట్టి వారు చెప్పలేరు. 'క్రైస్తవనాడు' పాఠకులు అలా కారాదన్నదే మా ఆకాంక్ష. అందుకోసమే పరిశుద్ధగ్రంథంలో గల అనేక సంగతులను వివరించుటకై 'క్రైస్తవనాడు' మొదట్నుంచీ బహు సంతోషంతో సంకల్పించింది. ఆ సంకల్పాన్ని సంపూర్ణంగా నెరవేర్చుకోవాలంటే యేసు దగ్గరకే వెళ్లాలని మత్తయి 11:28లో చూడగలం. అందుకే ప్రతి ప్రశ్నకు యేసు (వాక్యం) నొద్దకు 'క్రైస్తవనాడు' వెళ్తుంది. 'నా దగ్గరకు వచ్చి నేర్చుకొనుడి' అని యేసుక్రీస్తువారే అభయమిచ్చారు. పరిశుద్ధ గ్రంథం చదువుతూ ధ్యానిస్తుండగా గ్రహింపును ఇచ్చేది ఆయనే. అది మా యెడలనూ నెరవేరుస్తున్న 'దేవునికి స్తోత్రము' - బ్రదర్ వైకెయార్.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వైకెయార్ (హోలీ బైబ్లిస్ట్)

# చలనం

విశ్వమంతా చలిస్తుందన్నది మనమెరిగిందే. విశ్వం అంటే అందున్న సమస్తం. ఆ సమస్తంలోనే మనమున్న భూగోళం ఓ చిన్న భాగం. ఆ చిన్న భాగంలోనే ఉన్న మనం ఆ దృష్ట్యా మరిచిన్న వాళ్లం. అయినా అందులో కూడా మనకంటే చిన్నవి, పెద్దవి, సాధు, క్రూర, జంతు, కీటక, జలచరాలెన్నో కలవు. అన్నీ చలించేవే. విశ్వంలో గల ప్రతి వస్తువూ చలించేదే. ఈ మహా విశ్వాన చలిస్తూ మిగితా వాటిపై ఆధిపత్యం చలాయించే మనదొక ప్రత్యేక జీవన శైలి. మన జీవన విధానంలో కాలక్రమేణా అనేక మార్పులు, కట్టుబాట్లు, వావి వరుసలు, ఎక్కువ తక్కువ భేదాలు, ధనిక బీద తారతమ్యాలే గాక పారంపర్యాచారములు కొన్ని చలిస్తూ మన ఎదుగుదలతోబాటు ఎదుగుతున్నాయి. మరి కొన్ని పారంపర్యాచారములు మృగ్యమైపోతున్నాయి. అలా మృగ్యమైపోయే వాట్లో మంచివి ఉండకుండేట్లు చెడువి మాత్రమే ఉండేట్లు మనమే జాగ్రత్త పడాలి. మన ఎదుగుదలతోబాటు మంచి ఎదగాలి, చెడు తగ్గాలన్నది ప్రాముఖ్యం. విశ్వంలో మనకు కన్పించే, కన్పడని ప్రతి వస్తువూ... తుదకు మనం కూడా నిత్యం చలిస్తూనే ఉంటాం. అదే సృష్టి వైచిత్రి. చలిస్తూ ఓ నాటికి ఎవరికీ కనబడకుండా పోతాం. ఇందులోనూ మనదే ప్రత్యేకం. సృష్టిలో మరే జీవికి లేని భాగ్యం మనకోటుంది. కోటానుకోట్ల జీవులు నశిస్తున్నా వాటిని గుర్తించం. కానీ మనం ఈ లోకం వీడినా అనేక గుర్తులుంచిపోతున్నాం. రాబోవు తరానికి అవి ఓ జ్ఞాపకం. 'మనకు ఊహ తెలిసినప్పటినుండి మన చలనం ఎలా ఉందన్నది ఎరుగుతూ చలిస్తుంటే ఆ చలనం వల్ల లభించే జీవితం అనేక తరాలకు మార్గదర్శి. విశ్వంలో మనల్ని ఇంత ప్రత్యేకంగా నిర్మించి జీవింపజేస్తున్న దేవుడు మన జీవిత చలనానికి మార్గనిర్ధేశకుడైతే ఆ జీవితం ఈ లోకాన మరింత గొప్పదిగా అనేక తరాల వారికి వెలుగునిస్తుంది'. విశ్వంలో ప్రతి వస్తువూ చలనం కలిగి ఉంటూ అనాదిగా ఆయన ఆజ్ఞను పాటిస్తున్నాయని బైబిలు చెప్తుంది. వాటిలా దేవుడు మనల్ని చేయలేదు. మనల్ని ఆయనవలే స్వయిష్టాలు నెరవేర్చుకొనే స్వతంత్రుల్నిగా చేసారు. దేవున్ని నమ్ముట నమ్మకపోవుటన్నదాంట్లో ఎవరిష్టం వాళ్లది. ' ఈ లోకంలో మన చలనం ఎలా ఉంటే అందరికీ ఆశీర్వాదకరంగా ఉంటుందో సంపూర్ణంగా తెలియజేసే గ్రంథమైన హోలీ బైబిలును దేవుడు ఇచ్చారు. ఇది ఆయన ఉచిత కృప. ఆ గ్రంథాన్ని చదివినంత మాత్రాన లాభం లేదు. చదివిన దాన్ని గ్రహించి ఆచరిస్తేనే మనం దేవుని పిల్లలంగా దేవునిచే గుర్తించబడతాం '. దేవుని సృష్టే చలనంలో ఓ క్రమాన్ని కన్పరిస్తే... ఆయన పిల్లలంగా మనం మరెంత క్రమాన్ని మన బ్రతుకు చలనంలో కన్పరచాలోనన్నది అనుక్షణం గుర్తెరగాలి.

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



**భూ**మ్మీద ఉన్న ప్రతి మనిషి తాను పుట్టిన తరువాత ఎదిగే క్రమంలో అనేక మార్పులకు లోనౌతున్నారని మనకు తెలుసు. అనగా.... ప్రతి మనిషికి రాత్రి 10 గంటలు దాటితే సాధారణంగా కళ్లు మూతలుపడుతుంటాయి. అలాగే తెల్లవారితే ఎవరూ లేపకపోయిన మనకు మెలకువ వచ్చేస్తుంది. అలాగే మనం యౌవ్వనంలోకి అడుగిడుచుండగా శరీరం అనేక మార్పులకు లోనగుట చూడగలరు. అలాగే వయస్సు పెరుగుతున్నకొలది వృద్ధాప్యం అనేది ప్రారంభమౌతుంది. తరువాత మరణంతో ఈ లోకంలో మన జీవనయాత్ర ముగుస్తుంది. ఇది ఆలోచించు అందరికి అవగాహన అవుతుంది. అనేకులు ఆలోచించని సంగతులను గురించి మనల్ని ఆలోచింపజేస్తున్న గ్రంథం పరిశుద్ధ గ్రంథమన్నది మనకు తెలుసు. మన ఆలోచనలవల్ల ఉత్పన్నమైయ్యే ప్రశ్నలలో కొన్ని... జీవిస్తున్న కాలంలో శరీరంలో ఇన్ని మార్పులు ఎందుకువస్తున్నాయి? అలా రావటానికి గల కారణం ఏంటి? అంతెందుకు పుట్టినప్పుడు మన రూపం ఒకలా , పెరుగుతున్న కొలదీ మన రూపం మరోలా మారుతుండుట చూస్తుంటాం. పుట్టినప్పుడు ఉన్న రూపం యౌవ్వనంలో ఉండదు. యౌవ్వనంలో ఉన్న రూపం వృద్ధాప్యంలో ఉండదు. దానిక్కారణమేంటి?

మనం ఒకసారి ఆలోచించగలిగితే మన శరీరంలో కాలం అనేది ఒక యంత్రంలా పనిచేస్తుందని, కాలగమనం మనలను శాసిస్తుందని అర్థమౌతుంది. అందుకే కాలం చాలా విలువైనదని అంటుంటారు. పగటిపూట ఉన్నట్లు రాత్రులు ఉండలేము, రాత్రులు ఉన్నట్లు రేపు ఉండలేము. ఏ రోజుకారోజు కొత్త జీవితం. నిన్న జీవితాన్ని వెనుకకు తేలేము. రేపటి జీవితాన్ని ఊహించలేము. ఇది జగమెరిగిన సత్యం. దీన్ని ఎవరూ కాదనలేరు. జీవితాల్లోనే కాదుగాని యావత్తు ప్రకృతి చక్రం కూడా కాలం మీదే ఆధారపడిఉంది. ఎందుకంటే కాలం అనేది దేవునిది. కాబట్టే హోలీ బైబిలు ఇలా చెబుతుంది...

**కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు. ★**

చదివారు కదా దేవుని మాట. కాలాలు సమయాలు ఆయన స్వాధీనములో ఉన్నాయి. అందుకే ఏ కాలంలో జరిగేవి ఆ కాలంలో జరుగుతున్నాయి. సూర్యునికి నిర్ధేశించిన సమయానికి వస్తాడు, వెళ్తాడు. సూర్యుడు రాకపోతే మనకు వెలుగు అన్నదే ఉండదని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది, దీన్ని శాస్త్రవేత్తలు కూడా ఒప్పుకుంటున్నారు. తద్వారా అందరూ నమ్ముతున్నారు.

**భూమిమీద వెలుగిచ్చుటకు 'అవి' (సూర్యచంద్ర నక్షత్రాలు) ఆకాశ విశాలమందు జ్యోతులైయుండు గాకనియు పలికెను. ★**

కేవలం భూమ్మీద వెలుగిచ్చుటకు మాత్రమే సూర్యున్ని సృజించినట్లు దేవుడు వ్రాయించారు. దీన్ని బట్టైనా దేవుడు కాలాలను సమయాలను ఆయన స్వాధీనంలో ఉంచుకున్నారని తేటతెల్లమౌతుంది. కాబట్టే సూర్యుడు తన సమయానికి వస్తున్నాడు. దేవుడు ఏర్పరిచిన కట్టడను సూర్యుడే కాదుగాని ప్రకృతిలో ఉన్న ప్రతి వస్తువు దాటడం లేదు. మరి దేవుడు కాలాలను బట్టే మనుష్య శరీరంలో మార్పులను పెట్టారు. అంటే పుట్టిన ప్రతి మనిషి (దేవున్ని నమ్మిన వారైనా, నమ్మని వారైనా) దేవుని చేతిలో ఉన్నారని మనం అర్థం చేసుకోవాలి. కాదంటారా! అవుననే అంటుంది హోలీ బైబిలు.

**నా కాలగతులు నీ వశములో నున్నవి. ★**

పుట్టకముందు నుండి దేవుని ప్రణాళిక ప్రకారం తల్లి గర్భంలోకి ప్రవేశిస్తున్నాం. తల్లి గర్భంలో 9 నెలలు అతి జాగ్రత్తగా దేవుడు మనల్ని సంరక్షిస్తున్నారు. అలాగే పుట్టిన తరువాత జీవితంలో జరిగే మార్పులు కూడా దేవుని చిత్త ప్రకారమే జరుగుతున్నాయి. కాని అనేకుల జీవనం మాత్రం దేవునికి దూరంగానే ఉందని నేటి సమాజాన్ని చూస్తుంటే అర్థమౌతుంది. క్రైస్తవుల్లోనే అనేకులు దేవుని చిత్త ప్రకారం జీవిస్తున్నామని చెప్పుకుంటున్నారే గాని వారి ఇష్ట ప్రకారం (దేవుని ఇష్టం కాదు) జరిగించుటకు వేగిరపడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? ఒకసారి ఆలోచించండి.

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

**క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513**

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

శిక్షణ పొందండి! శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య



దైవజనులు
శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు

'దైవసేవ-దేశసేవా తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్పసువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగువారికి చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!! అందుచేతనే స్వయాన ప్రభువువారే "కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు" అని వాపోయారు.

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 33 సం॥ల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

నిర్వహించుకోర్సు: 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సం॥లు (4 సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సం॥లు (6 సెమిస్టర్లు)
3) Dual Degree Courses (B.Th & B.A) మూడు సం॥లు (6 సెమిస్టర్లు)

అర్హతలు :- రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥పైన వయస్సు గలవారు వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

స్త్రీలకు ప్రత్యేక వసతి

భోజనము, వసతి : ఉచితం, బోధనా భాష : తెలుగు



Maranatha Veda Patasala, Visakha (2015-16)

ప్రత్యేకతలు
ఉన్నత విద్యార్హతలు, వాక్య పరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపక బృందం మరియు వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము.

వివరములకు:
రెవ. శిరిపురపు సైలస్ ప్రకాష్ M.Com., M.Div. (U.S.A)
డైరెక్టర్, మరనాత వేద పాఠశాల
50-43-9, పి&టి కొలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్: 9848124651, 9949590555, 8897884111
maranathavisakha@gmail.com, silasindia@gmail.com



# డా.నిరీక్షణ కె.కంచర్ల "సమాలోచన" అంశాలు.. ఇప్పటి క్రైస్తవంలో కనబడే నిజాలు!

**ఈమధ్యే డా.నిరీక్షణ కె.కంచర్ల (డైరెక్టర్ : మరనాత థియోలాజికల్ సెమినరి, హైద్రాబాద్) గారి రచన "సమాలోచన" చదవడం తటస్థించింది. అందున్న అంశాలు యేసు శిష్యులు నాడు చేసిన సేవలతో ఇప్పటి క్రైస్తవంలో కనబడే పోకడలను ఎత్తి చూపాయి. మీరూ చదవండి.. మీ అభిప్రాయాలు చెప్పవచ్చు.**



Dr. Nireekshana K. Kancharla
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : Maranatha Theological Seminary
Hyderabad

## ఆధ్యాత్మిక దారిద్ర్యం!

క్రీస్తు ప్రభుని బోధలు సర్వకాల సర్వజనీనాలు! దేశ, కాల, వయో, వర్గ, బేధాలు లేకుండ ప్రపంచమంతా, ఆచరించి, ఆరాధించి, విమోచన పొందవలసిన మానవీయ మూల్యాలు, పరలోకరాజ్య ప్రవేశద్వారాలు! మరి ఇంతకాలంగా బోధకులు, సువార్తికులు, విశ్వాసులు ప్రభుని బోధనలను ప్రచురపరుస్తూవున్నా, ప్రపంచ ప్రజలు ఎందుకు పెడచెవిని పెడుతున్నారు? విశ్వవ్యాప్తమైన క్రైస్తవసంఘం, క్రొత్తవారిని ప్రభువు సన్నిధికి, నడిపించవలసినంతగా, ఎందుకు నడిపించలేకపోతున్నది? ఇది బోధకుల లోపమా? శ్రోతల నిర్లక్ష్యమా? లేక చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావమా? ఈ విషయాలను సమాలోచింపవలసిన కర్తవ్యం ప్రతి క్రైస్తవుని మీద ఉన్నదని వేరుగా చెప్పనవసరం లేదు!

అయితే మేధావుల అభిప్రాయాల ప్రకారం, బోధకులలో కొందరు సమర్థులు కాకపోవటంచేత, బాధ్యత వహించవలసిన సంఘాధికారులలో కొందరు తమ బాధ్యతలను విస్మరించి, లేఖనాలను సరిగా వివరించలేక పోవటం చేత ప్రజలు సారాంశాన్ని గ్రహించలేకపోతున్నారు. అందుచేత సమర్థులైనవారి బోధలు సత్ఫలితాలనియ్యలేక పోతున్నాయి. ఇవి 'ఆధ్యాత్మిక దారిద్ర్యానికి' కారణాలని భావించవచ్చు!

## యేసు కు సాదృశ్యం ఇదా?!

సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది హోలీ బైబిల్లో పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?





## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? హోలీ బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్ .



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

## దేవుని జ్ఞానం

***ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము.*** ★

***యెహోవాయే జ్ఞానమిచ్చువాడు. తెలివియు, వివేచనయు ఆయన నోటనుండి (వాక్కు) వచ్చును. ఆయన యదార్థవంతులను వర్ధిల్లజేయును.*** ★

దేవుని తెలుసుకోవాలంటే మానవ జ్ఞానం సరిపోదు. కాబట్టి దేవుని తెలుసుకొనుట ఎలా? అన్న సందేహాన్ని దైవ గ్రంథమైన పరిశుద్ధ గ్రంథం మనకు తీరుస్తుందనుట నిర్వివాదాంశం

***మీలో ఎవనికైననూ జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను,అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు. అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను.*** ★

అట్టి విధంగా మనం పొందిన జ్ఞానమే ప్రభువైన యేసుక్రీస్తు అనగా వాక్యము. యేసుక్రీస్తును (వాక్యము) మనము కలిగియుంటే మనకేవిధమైన ఆటంకములు కలుగవు. మనమనుకున్నవన్నీ చేయించు శక్తిమంతులే ప్రభువైన యేసుక్రీస్తు. ఆయనచే పిలువబడిన వారమై క్రైస్తవులమైనాము.

***పిలువబడినవారికే క్రీస్తు దేవుని శక్తియును దేవుని జ్ఞానమునైయున్నాడు.*** ★

పై మాట క్రైస్తవులందరి జీవితాలలో కనబడుతూ సాక్ష్యమివ్వాలి. క్రైస్తవులందరూ మారుమనస్సు పొందక ముందున్న జీవితాన్ని ఇప్పటి జీవితానికి బేరీజు వేసి చూసుకుంటే ఎంతో మార్పు సుస్పష్టంగా కనుబడాలి. అలా కనబడని జీవిత సాక్ష్యం గల వారుంటే వారు క్రైస్తవులే కారు. చెప్పుకొనుటకు మాత్రమే క్రీస్తువారు కానీ క్రియలులేనివారు.

***నా మార్గముల ననుసరించువారు ధన్యులు. ఉప దేశమును నిరాకరింపక దాని నవలంభించి 'జ్ఞానులై' యుండుడి.*** ★

***యెహోవా తన నీతినిబట్టి 'సంతోషముగలవాడై' 'ఉపదేశక్రమమొకటి' ఘనపరచి గొప్పచేసెను.*** ★

కాబట్టి పై లేఖనం ప్రకారం ఉపదేశక్రమాన్ని బాగుగా ఎరుగుటకు ప్రయత్నించి, దైవ చిత్తాన్ని ఎరిగి ఉప దేశించాలి. అట్టివారికే ఎవరూ ఎదురు నిల్వలేరని మనకు ప్రభువే లూకా సువార్తలో వాగ్దానం చేసినట్లు కనబడ్తుంది. ఆలాగున ఎరుగని వారు దేవుని మనస్సును పరిశుద్ధ గ్రంథంలో చూడలేరు. దేవుని మనస్సు మనం ఎరుగుటకు ఈ లోక జ్ఞానం సరిపోదు. ఈ లోకజ్ఞానాన్ని వెంటాడు వారికి దేవుడే తన జ్ఞానాన్ని మరుగుచేస్తాడని గ్రహించాలి. అందుకు ఆధారమే ఈ క్రింది వాక్యం....

***నీవు వారి హృదయమునకు జ్ఞానము మరుగుచేసితివి. కావున నీవు వారిని హెచ్చింపవు.*** ★

దేవుడే మరుగుచేయుటవల్ల మనుష్యుల జ్ఞానం దేవుని అర్థంచేసుకొనుటకు సరిపోవుటలేదని గ్రహించుట ఉత్తమం. అందువల్ల ఆయనను మనం వేడుకొంటే ఆయనే మనకు తగు సహాయం దయచేయును. మనం ఏమి వివరించినను ప్రతి వివరణకు పరిశుద్ధ గ్రంథంలో లేఖనాధారం ఉండాలి. అటువంటి వివేచన మనం కలిగి ఉండాలి. మన సొంతమాటలు వాక్చాతుర్యాలు పనికిరావు.

***వాక్చాతుర్యము గలవారి పలుకును ఆయన నిరర్థకము చేయును. పెద్దలను బుద్ధిలేని వారినిగా చేయును.*** ★

***భూజనుల అధిపతుల వివేచనను ఆయన నిరర్థకపరచును.*** ★

పైన చదివిన వాక్యాలు గ్రహించారని తలుస్తాను. వాక్చాతుర్యం గలవారెందరో తరువాత కాలంలో భంగపడినట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. కాబట్టి మనం దైవచిత్తానుసారమైన జ్ఞానాన్ని తెలుసుకొని జీవిస్తూ బోధించుటే మనకి ఆశీర్వాదం. దేవుని ఎరుగుటకు మనం తగు జ్ఞానాన్ని దేవున్నే అడగాలని మొదట్లోనే మీరు చదివిన లేఖనం చెబుతుంది.

ఆ లేఖనం ద్వారా దేవుడు మనకిచ్చిన వాగ్దానాన్ని బట్టి దేవుని జ్ఞానాన్ని అనగా యేసుక్రీస్తును మనం పొందుటకు అవకాశం ఉంది. ప్రభువే మనకు తోడై ఉంటే పరిశుద్ధ గ్రంథం క్షుణ్ణంగా అర్థమవుతుంది. ఎందుకంటే ప్రభువే ఆత్మ గనుక. లోకజ్ఞానమెట్టిదో, దేవుడు మనకు అనుగ్రహించుజ్ఞానం ఎట్టిదో పరిశుద్ధ గ్రంథనందే చూద్దాం.

***సత్యమునకు (వాక్యానికి) విరోధముగా అబద్దమాడవద్దు. ఈ జ్ఞానము పై నుండి దిగివచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానమువంటిదియునైయున్నది.*** ★

***అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదటి పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది. నీతి ఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును.*** ★

ఇంతగా దేవుడు మనకు లేఖనాల ద్వారా తన్ను తాను బయలుపరచుకొనుచుండగా గ్రహింపనివారు మనం క్రైస్తవులమనిపించు కొనదగునా? ఆలోచించండి! దేవుని జ్ఞానమైన క్రీస్తును మనం కలిగి ఉండాలి. ఆయన ద్వారా లేఖనాలను గ్రహిస్తూ లోకానికి సమాధానం ప్రకటింపవలసిన బాధ్యత గల వారము మనమే సుమా! ఆ విధంగా సమాధానాన్ని లోకానికి అనగా క్రీస్తునెరుగని వారికి ప్రకటిస్తే ఆ సమాధానం మనం ప్రకటించుచుండగా అదే సమయంలో మనకు దేవుడు తన జ్ఞానాన్ని విత్తుతానని వాగ్దానం చేసినట్లు పై లేఖనం చెప్తుంది. మన నీతికి తగిన "ఫలాన్ని" దయచేస్తానన్న దేవుని లేఖనం గ్రహించుకుందాం!

అట్టి "ఫలాన్ని" పొందుటకే మనం దేవునిచే ఆకర్షింపబడి క్రీస్తువారమైనాము. మరనేకులను క్రీస్తువారుగా మార్చుటకు సాధానాలుగా దేవుడు మనందరిని వాడుకొనుటకు ఇష్టపడుటే మనకెంతో భాగ్యం! కాదంటారా? ఆలోచించండి. అంతకుమించిన భాగ్యం ఇంకోటి లేదని నాకన్పిస్తుంది. ఎందుకంటే క్రైస్తవులైన వారు క్రీస్తు వారని, క్రీస్తు దేవుని వారని బైబిలు భరోసా ఇస్తుంది.

# పనికిమాలిన 'డాక్టరేట్లు', 'డిగ్రీలు' తదితర 'బిరుదు'లతో లోకాతిశయం వెలగబెడుతున్న వారికో విన్నపం!

**డా. నిరీక్షణ కె. కంచర్ల** గారు బైబిలు కాలేజీలకు సంబంధించి రాసిన "క్రైస్తవ వేదవిద్యా సంస్థలు – గుర్తింపు ఆవశ్యకత" అయితే తెలుగు రాష్ట్రాల్లో సంచలనాలను రేపుతూనే ఉందని వింటున్నాం. అవును, డాక్టరేట్లు, డిగ్రీలు తదితర బిరుదులనిచ్చే కళాశాలకున్న విలువేపాటిదన్నది పట్టించుకోకుండా.. కేవలం తమ పేర్లకు ముందు, వెనుకాల డిగ్రీలు వేసుకునే అవకాశం కలుగుతోందన్న లోకాతిశయంతో మనలో అనేకులు ఆ యా బైబిల్ కాలేజీలు, యూనివర్సిటీలకు సర్టిఫికెట్ల కోసం పరుగులు తీస్తున్నారు. అలాంటి వారిలో తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా చెప్పుకునేవారు, టివిల్లో ప్రసంగాలు చేస్తున్నవారూ ఎందరో ఉన్నట్లు మా దృష్టికొచ్చింది. ఏ కాలేజీ లేక యూనివర్సిటీ ఎవరెవరికి డాక్టరేట్లు, డిగ్రీలు ఇచ్చింది? బిషప్, రెవరెండ్లు, బిరుదులు పొందిన వారి పరిస్థితేంటి? అలా ప్రతి విషయంపైనా 'క్రైస్తవనాడు' దృష్టిసారిస్తోంది.

అనవసరపు ఆర్భాటాన్ని, లోకాతిశయాన్ని వదిలి తమ పేర్లకు ముందు, వెనుక సేవకు ఏమాత్రం ఉపయోగకరం కాని డాక్టరేట్లు, డిగ్రీలు, బిషప్, రెవరెండ్, బిరుదులు తదితర వాటిని తొలగించుకుంటే మంచిదని సేవాభారం కలిగిన ఎందరో హితవుపలుకుతున్నారు. హితోక్తులు వినుట శ్రేయస్కరం అని 'క్రైస్తవనాడు' అనేక సందర్భాల్లో ప్రచురిస్తుంటుంది. దాన్ని ఈ సందర్భానా మరోసారి గుర్తుచేస్తున్నాం. కొందరు ఇంతకు మునుపు 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన ఇందుకు సంబంధించిన వార్తను బట్టి తమ పేర్లకు ముందున్న డాక్టరేట్ తదితర వాటిని తొలగించుకున్నారు. ఆ సంగతి వారి ప్రచురణల్లోను, పోస్టర్లలోను కనబడుతుంది. అలాంటి వారందరికీ ఈ సందర్భాన 'క్రైస్తవనాడు' ద్వారా అభినందనలు తెలుపుతున్నాం.

**పనికిమాలిన డాక్టరేట్లు, డిగ్రీలు, బిషప్, రెవరెండ్, బిరుదులు తదితర లోకాతిశయాన్నిచ్చే వాటని తొలగించండన్న అనేకుల కోరికను మన్నించి తొలగించుకున్నవారెవరో, తొలగించుకోకుండా వాటియందే అతిశయించువారెవరో.. తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో పాఠకులు చూడగలరు. అలాగే లోకాతిశయానికై వెంపర్లాడేవారిని ఆకట్టుకొని తమ పబ్బంగడుపుకుంటున్న బైబిల్ కాలేజీలు / యూనివర్సిటీల వ్యవహారాలేంటో తెలిపేందుకు ఏమాత్రం సంకోచించం.. వెనుదీయం. అందు తన మన తేడాలుండవు.**

## డాక్టరేట్ అంత సుళువా?!

ఈమధ్య కాలంలో ఇతరులనేకులు – ఏం బ్రదర్ మీ క్రైస్తవుల్లో ప్రతి ఇంటిలో 'డాక్టర్లు' ఇద్దరు ముగ్గురు పైనే ఉంటున్నారు. మీలో 'డాక్టరేట్' పొందటం అంత సుళువా అంటూ ప్రశ్నిస్తున్నారు. లోకాన, మనలోనూ అందుకు తగ్గ చర్చలు జరుగుతున్నాయనీ తెలుస్తోంది. అవును మరి, లోకాన ఏ యూనివర్సిటీ వారి నుంచైనా ఓ డాక్టరేట్ పొందాలంటే ఎంత కష్టతరమో? ఆలోచించాలి!

**క్రైస్తవులకున్న 'డాక్టరేట్లు', బిషప్, రెవరెండ్లు తదితర వాటిని బట్టి లోకాన జరిగే చర్చవల్ల యేసునామం దూషింపబడకూడదన్న అనేకుల ఆసక్తే మీకిలా తెలుపుతున్నాం. ఆ యా డిగ్రీలు (పనికిమాలినవి) పొంది తమ పేర్లకు ముందు వాటిని పెట్టుకొని అతిశయిస్తున్న వారెవరో ఇది చదివిన మీకు చూడాలని అనిపిస్తోందా? త్వరలో చూద్దురుగాని.** – బ్రదర్ వైకెయార్.



# చాకిరేవు



-ఎడిటర్

## క్రైస్తవ ముసుగులో.. 'మంత్రగాళ్లు'!

**మంత్రప్రయోగపు కొడుకులారా, 'వ్యభిచార' సంతానమా, 'వేశ్యాసంతానమా, మీరిక్కడికి రండి. మీరెవని 'ఎగతాళి' చేయుచున్నారు? ఎవని చూచి నోరు తెరచి నాలుక చాచుచున్నారు? మీరు 'తిరుగుబాటు' చేయువారును 'అబద్ధికులును' కారా?** ★

చదువబడిన వాక్యంలో తిట్లు నేడనేకమంది బోధకులకు సరిపోతాయి. క్రైస్తవముసుగులో రకరకాల గారడీలు చేస్తున్న బోధకులెక్కువైపోతున్నారు. వారి హంగు ఆర్భాటాలు చూచి అమాయకులెందరో మోసానికి గురౌతున్నారు. 'వాక్యంలో' పట్టులేక హోలీ బైబిలును సరిగా చదవకపోవుటే అందుక్కారణం. ఇది అక్షర సత్యం. ఆత్మీయ నిజం. అనేకమంది గారడీ సీమోన్ల అవతారమెత్తుతున్నారు. స్వస్థతావరంగలవారేనంటూ డబ్బాలు కొట్టుకుంటున్నారు. వారి భజనపరులు ఆ విషయానికి మరింత ప్రచారం కల్పిస్తుంటారు. తద్వారా జనమే జనం. వారి సభలకు వేలం వెర్రిగా పరుగెడుతుంటారు. నిజానికి వారికి జరిగేది ఏదీ ఉండదన్నది హోలీ బైబిల్లో పట్టున్నవారి మాట. ఓ రకంగా చాలెంజ్ కూడాను.


కొబ్బరి నూనె సీసాల వ్యాపారంలో లక్షలాది రూపాయలు సంపాదన అట్టి 'మంత్రగాళ్ల'కు చేరుతుంది. రుమాళ్ల రూపాన తెల్లని గుడ్డలు అమ్ముతూ లక్షలు సంపాదించేస్తున్నారు. ఇవన్నీ సామాన్య, దీర్ఘకాల, భయంకర రోగాల్ని సహితం తగ్గించేస్తాయంటూ ప్రగల్భాలు పలుకుతుంటారు ఆయా బోధకులు, వారి చెంచా గాళ్లు. అయితే స్వస్థతకు 'క్రైస్తవనాడు' వ్యతిరేకమా? అట్లనుకోకండి. క్రైస్తవులే కాదుగాని ఆస్తికులైన ఇతరులూ దేవుడు బాగుచేస్తారని నమ్ముతారు. బాగవకపోతే క్రైస్తవులు దేవున్ని విడిచేస్తారా? క్రైస్తవులు దేవున్నుంచి కోరేది స్వస్థతా? లేక రక్షణా? యేసు రక్షకుడని వ్రాయబడింది. ఆ రక్షణలో మనముంటేచాలు. మనకన్నీ వాటంతటవేవస్తాయి. దేవున్ని హోలీ బైబిలు ద్వారా ఎరుగుతూ దాన్ని ఆచరణలో చూపితే చాలు. అన్నీ అడక్కుండానే ఇచ్చేదేవున్నే మనం కలిగున్నాం. మోసగాళ్ల, మంత్రగాళ్ల బారినపడి కుదేలు అవనవసరం లేదు.

క్రైస్తవం పేరట మంత్ర తంత్ర గారడీ విద్యలవంటి లేని వాటితో పబ్బంగడుపుకునే ప్రతి వారూ పై వాక్యంలో వ్రాయబడినట్లు 'మంత్రప్రయోగపు కొడుకులే'! 'వ్యభిచార' సంతానమే. 'వేశ్య' సంతానమే. అందెట్టి సందేహంలేదన్నది హోలీ బైబిల్ పండితుల వ్యాఖ్యానం. వారందరూ వాక్య వ్యతిరేకులు. అనగా 'తిరుగుబాటు' చేయువారు. సత్యాన్ని అసత్యంగా బోధిస్తూ కోట్లకు పడగలెత్తుతున్న 'అబద్ధికులు'. వారి బ్రతుకులు కడకు నికృష్టంగానే ముగుస్తాయి. ఆ తర్వాత నరకమే వారికోటు.

యేసుక్రీస్తును వెంబడించక వారినే గుడ్డిగా అనుసరించేవారి గతీ కడకు అలాగే ఉంటుందన్న వాక్యాసక్తి పరుల మాటలు కాస్త చెవిన పెట్టాలని కోరుతున్నాం. దేవుడిచ్చేవి కోరక, దేవున్నే కోరేవారే ధన్యులు. 'క్రైస్తవనాడు' పాఠకులు అట్టివారే కావాలన్నది మా ఆశ. అందుకే మా ఈ 'ఆరాటం'. వాక్యం కోసం మా 'పోరాటం'. మరింత వివరణకై మీ సందేహాలు వ్రాయండి. మరనేకులకు ఈ విషయాలు తెలపండి.

లోకస్థులు మనల్ని కూడా మూఢభక్తి పరులమనరాదు. మూఢభక్తి ఎవరికీ మేలుచేయదు. లోకాన విజ్ఞులూ దాన్ని ఒప్పరు. మన భక్తి వాక్యానుసారమైనదై ఉండాలి. ఆ 'వాక్యం వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును' అన్నది మన కుటుంబాల ద్వారా జరగాలి. అట్టివారే దేవునికిష్టులు. వాక్యాన్నే నమ్మండి. మోసగాళ్లనుకాదు. వాక్యాన్ని కూడా తమ 'చేష్టలకు' అనుకూలంగా మార్చుకున్న / కుంటున్న వారిని సమాజానికి బాహాటంగా పట్టి అప్పగించాలి. క్రైస్తవంలో అట్టి మూఢాచారాలులేవని నిరూపించాలి. అందుకు వాక్యం నేర్చుకొనుట తప్పనిసరి. మరిన్ని 'సత్యసంబంధ' వివరణలకై 'క్రైస్తవనాడు' కొరకు ప్రార్థించాలని కోరుతున్నాం.

# ఎస్.విజయప్రసాద్ రెడ్డి తిట్లదండకం!



బలభద్రపురం ప్రాంతంలో సేవ చేస్తున్న (?) ఎస్.విజయప్రసాద్ రెడ్డి తన ప్రసంగాల్లో పేరెన్నికగన్న పలువురు సేవకుల్ని విమర్శించుటయే గాక, వారి పేర్లు చెబుతూ తిట్లదండకం మొదలెడతారని సేవకుల్లో చర్చలు జరుగుతున్నాయి. సోషల్ సైట్లలో ఆయన అందర్నీ తిడుతున్న దృశ్యాల్ని మాత్రమే ఒక చిన్నపాటి వీడియోగా చేసి అందరికీ షేర్ చేస్తున్నారు.

ఎస్.విజయప్రసాద్ రెడ్డి అడ్రస్ కనుక్కోండి, నేనతని సంగతి తేలుస్తానంటూ హెచ్చరిస్తున్న మెస్సేజ్‌ని బిషప్ హోరీ సెబాస్టియన్ షేర్ చేసారు. మరి కొందరు ఆయనలా తిట్టడానికి కారణం – ఆయనకు విద్యనేర్పిన పి.డి.సుందర్రావే అంటున్నారు. గురువు చేస్తే శిష్యుడు చేయడా అంటున్నారు సేవకులు. అందుకు రుజువుగా పి.డి.సుందర్రావుని జయశాలి అంటూ విజయప్రసాద్ రెడ్డి పొగుడుతున్న క్లిప్పింగును అందరికీ పంపుతున్నారు. ఏదేమైన విజయప్రసాద్ రెడ్డి బహిరంగ సభల్లో వ్యక్తిగత దూషణలకు తెగబడ్డాన్ని ఎవరూ హర్షించట్లేదు.

క్రైస్తవుల్లో – బోధలనేకరకాలుగా సాగుతున్నాయి. ఎవరికి వారిదే సత్యమంటున్నారు. ఎవరిది సత్యమన్నది తెలియాలంటే లేఖ నాల్లో.. తద్వారా జీవితాన ఫలించేవారు ఎదురవ్వాలి. అప్పుడు ఏది సత్యమన్నది తేటతెల్లం కాగలదు. అయినా, చాలామంది విశ్వాసులు దురదచెవులుగలవారై బోధ వినేందుకు తాము ఆశ్రయించినవారు చెబుతున్నది తప్పని తెలిసినా, వారి బతుకులో మంచిసాక్ష్యం లేదని తెలిసినా ఒప్పరు.. వారిని వీడరు. ఈ పరిస్థితి మారాలి. బోధకులను, వారి బ్రతుకులను పరీక్షించాల్సిన రోజుల్లో మనమున్నామంటున్నారు మరికొందరు సేవకులు. దీని పర్యవసానమెలా ఉంటుందో వేచి చూడాల్సిందే!

# వెలుగు దూత ఎవరు?

## మీ జవాబేంటి?

మనలో చాలామంది 'వెలుగు దూత' ఎవరన్నదానికి జవాబు రకరకాలుగా చెబుతుంటారు. మీరేమనుకుంటున్నారో మాకు తెలియజేయగలరు. మీ వివరణా మేము ప్రచురిస్తాం. మీ వివరణ 8333012184 వాట్సప్ నెంబర్‌కు పంపగలరు. దేవుని వాక్య విస్తరణలో మీరంతా పాలివారవాలన్నది మా ఆకాంక్ష. అత్యధికుల్లో ఇలాంటి ఆసక్తి లేకపోవడం వల్లే పరిశుద్ధగ్రంథంలో తప్పులంటూ అనేకులు విమర్శిస్తున్నారు.. పుస్తకాలూ రాస్తున్నారు. వాటికి ముగింపు పలకాలంటే వాక్యభావాన్ని మనం విస్తారంగా వెదజల్లాలన్నది వాక్యాసక్తిపరుల కోరిక. రండి! ఇటువంటివెన్నో వివరణలు సమాజంలోకి పంపుదాం!! పరిశుద్ధగ్రంథ ఔన్నత్యాన్ని చాటుదాం –**బ్రదర్ వైకెయార్.**

తెరారాధన(?)లతో తెలుగు రాష్ట్రాల్ని ముంచెత్తుతున్న బోధకులు...

## భ్రష్టులా లేక కాపర్లా?!

(రాబోవు 'క్రైస్తవనాడు'లో)

# అహంకారదృష్టి

**అ**హంకారదృష్టి గలవారెప్పుడూ తామే గొప్పవారమని, తమ్మును మించినవారు లేరని గర్విస్తారు. అలాంటివారిని దేవుడు ద్వేషిస్తాడు. అహంకారదృష్టిగలవారు యెహోవాకు హేయులు.

**'యెహోవాకు అసహ్యములైనవి ఆరు కలవు. ఏడును ఆయనకు హేయములు అవేవనగా, అహంకారదృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును.'** – సామెతలు 6:16-19

దేవుడు అసహ్యించుకొని ద్వేషించే హేయకార్యములలో అహంకారదృష్టి ఒకటి. అహంకారదృష్టిగలవారు భూమిపై పాదములు పెట్టి నడవరుగాని, తమకు తామే గొప్పగా యెంచుకుంటూ ఆకాశములో విహరిస్తుంటారు. వారి వస్త్రధారణ, మాటలు, నడతను చూడగానే మనకు తెలిసిపోతుంది వారెంత అహంకారులో. పొగరుపట్టిన మాటలు మాట్లాడుతూ ఇతరులను హీనముగా చూస్తూ కించపరుస్తుంటారు. ఇతరులను విమర్శిస్తూ నిందలు మోపుతారు. అహంకారులు – పరులజోలికి పోవడము, లేని వార్తలు పుట్టించడము, అభిషిక్తులను ముట్టుకోవడము, అబద్ధములు మాట్లాడుతూ అన్నదమ్ములలో జగడములు పుట్టించేవారుగా ఉంటారు. సంఘములను పాడుచేస్తారు. అహంకార దృష్టిగలవారికి దైవభయము బొత్తిగా ఉండదు.

**'మరియు యెహోవా సెలవిచ్చునదేమనగా – సీయోను కుమార్తెలు గర్విష్ఠురాండ్రై మెడచాచి నడుచుచు ఓర చూపులు చూచుచు కులుకుతో నడచుచు, తమ కాళ్లగజ్జలను మ్రోగించుచున్నారు.'**
– యెషయా 3:16

సీయోను కుమార్తెలు గర్విష్ఠురాండ్రై దైవభయము లేకుండా అహంకారముతో ఓరచూపులు చూస్తూ, మెడచాచి నడుస్తు తమ కాళ్లగజ్జలు మ్రోగిస్తు కులుకుతు నడుస్తు తమ వైభవమును ప్రదర్శిస్తున్నారు. కాబట్టి అట్టి స్త్రీల తలను బోడితలగా చేస్తాను అని దేవుడంటున్నాడు. దేవుని కంటే ఎక్కువగా తమ అందమును, వెండి, బంగారములను, సిరిసంపదలను ప్రేమించేవారు చివరకు ఏమీ లేనివారై నేలకూర్చుంటారని యెహోవా దేవుడు సెలవిస్తున్నాడు (యెషయా 3:16-26 వచనములు). దేవునియందు భయభక్తులు గల స్త్రీలు అణుకువ కలిగి తమ్మును తాము తగ్గించుకొని, పరిశుద్ధతనే వారి అలంకారముగా ఉంటే, దేవుడే వారికి భూషణముగా ఉంటాడు. కొందరు విశ్వాసులేగాని దైవభయం బొత్తిగా లేకుండా కాళ్ల గజ్జలు వేసికొని ఆరాధనకు వస్తారు. నీ కాళ్ల గజ్జలు మ్రోగినప్పుడు ఇతరుల దృష్టి దేవుని మీద నుండి మరలి నీతట్టు చూస్తారు. కాబట్టి దేవుని సన్నిధికి వెళ్లునప్పుడు గజ్జలు ధరింపకూడదు. అహంకారదృష్టి కలిగి గర్వముగా ప్రవర్తిస్తూండేవారు చివరకు ఏమీ లేనివారవుతారు. కాబట్టి నీలో అహంకారము, గర్వముంటే తొలగించుకొని దైవభయము కలిగి వినయమనస్కులై యుండడము నేర్చుకోవాలి. కొందరు స్త్రీలు, పురుషులు అహంకారదృష్టితో పరులజోలికి వెళుతు వారిని తక్కువగా అంచనా వేస్తు అవమానపరుస్తుంటారు.

**'తనకు పట్టని జగడమునుబట్టి రేగువాడు దాటిపోవుచున్న కుక్క చెవులు పట్టుకొనువానితో సమానుడు.'** – సామెతలు 26:17

అనవసరముగా పరులజోలికి పోకూడదు. అట్టివారు దాటిపోవుచున్న కుక్క చెవులు పట్టుకున్నవానితో సమానమని అంటున్నాడు. కుక్క చెవులు పట్టుకుంటే తప్పకుండ కరుస్తుంది.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

ఇతరుల విషయములలో అనవసరముగా తలదూర్చి కీడు తెచ్చుకోకుండ నిన్ను నీవు తగ్గించుకొని దేవుని సన్నిధిలో కూర్చుని నీ కుటుంబము కొరకు ప్రార్థించాలి. నీ కుటుంబము పైకి రావాలి, దేవుడు నిన్నేవిధంగా దీవించనైయున్నాడో, నీ యొద్ద నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో అని గురిగలిగి యుండాలి.

అహంకారదృష్టిగలవారు ఎప్పుడూ ఇతరులను విమర్శిస్తుంటారు. వారికి వాక్యజ్ఞానము లేకపోయినా, ఇతరులు వాక్యము చెప్తుంటే ఆ.. అతనేమి ప్రసంగము చేస్తున్నాడు? అంటూ విమర్శిస్తారు. గొప్ప అభిషిక్తులను కూడ తక్కువగా అంచనా వేసి మాట్లాడుతారు. దేవుడభిషేకించిన వారిని ముట్టుకుంటే కీడు కలుగుతుందనే దైవభయము మనలో ఉండాలి.

**'– నేనభిషేకించినవారిని ముట్టకూడదనియు నా ప్రవక్తలకు కీడు చేయకూడదనియు ఆయన ఆజ్ఞ ఇచ్చి ఆయన ఎవరినైనను వారికి హింసచేయనియ్య లేదు. ఆయన వారి కొరకు రాజులను గద్దించెను, దేశముమీదికి ఆయన కరవు రప్పించెను జీవధారమైన ధాన్యమంతయు కొట్టివేసెను.'**
– కీర్తనలు 105:14-16

దేవుని కార్యములు జరిగించుట కొరకు కొందరిని ఎన్నుకొని, వారిని ఏర్పరచుకొని, ప్రత్యేకించుకొని వారిని దేవుడు అభిషేకించి వాడుకుంటాడు. అట్టి అభిషిక్తులను గౌరవించాలి, వారి మాట వినాలి, వారికి సహకరించాలి. పరిశుద్ధుల అవసరతలలో పాలుపొందలి. అలాకాకుండ వారిని విమర్శిస్తు, చులకన చేసి మాట్లాడుతుంటే కీడు కలుగుతుంది. శాపము, దేవుని ఉగ్రత అట్టివారిపైకి వస్తుంది. కాబట్టి అహంకార దృష్టితో అభిషిక్తులను దైవజనులను విమర్శించకుండ దైవభయముతో వారికి సహకరించాలి. అహంకారదృష్టి నీలోనుండి తొలగించుకోవాలి.

అహంకారదృష్టి గలవారు ఇతరులకు తీర్పు తీరుస్తారు. వారి కంటిలో దూలము పెట్టుకొని ఇతరుల కంటిలోనున్న నలుసును చూస్తారు. చాలా సునాయాసముగా తీర్పు తీరుస్తుంటారు. మీరు తీర్పు తీర్చకుడని ప్రభువు చెప్తున్నాడు.

**'మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మునుగూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును, మీరు కొలుచుకొలత చొప్పుననే మీకును కొలువబడును. నీ కంటిలోనున్న దూలము నెంచక నీ సహోదరుని కంటిలోనున్న నలుసును చూచుట యేల? నీ కంటిలో దూలముండగా, నీవు నీ సహోదరుని చూచి – నీ కంటిలోనున్న నలుసును తీసివేయనిమ్మని చెప్పనేల? వేషధారీ, మొదట నీ కంటిలోనున్న దూలమును తీసివేయుటకు నీకు తేటగా కనబడును.'** – మత్తయి 7:1-15

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు. ఇతరులలో తప్పు చూపించేముందు మనలో ఏదైనా తప్పుందా? అని స్వపరీక్ష చేసుకోవాలి. మన తలంపులు, స్వభావము, జీవిత విధానములు దైవచిత్తానుసారముగా ఉన్నాయో లేదో పరీక్షించుకోవాలి. నీ కంటిలో దూలము పెట్టుకొని నీ సహోదరుని కంటిలో నలుసుందని తీర్పు తీర్చవద్దు. దైవభయము కలిగియుండాలి. కొందరు ఇతరులను వ్రేలుపెట్టి చూపి తిరస్కరిస్తారు. ఇట్టి కార్యములు విశ్వాసులకు తగవు గనుక మానుకోవాలి.

**'అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తరమిచ్చును. నీవు మొఱ్ఱపెట్టగా ఆయన నేనున్నాననును. ఇతరులను బాధించుటయు వ్రేలుపెట్టి చూపి తిరస్కరించుటయు చెడ్డదానినిబట్టి మాటలాడుటయు నీవు మాని ఆశించినదానిని ఆకలిగొనినవానికిచ్చి శ్రమ పడినవానిని తృప్తిపరచినయెడల చీకటిలో నీ వెలుగు ప్రకాశించును.'**
– యెషయా 58:9,10

నీవు ఇతరులను వ్రేలుపెట్టి చూపి తిరస్కరించడము, చెడుగా మాట్లాడటము మానుకోవాలి. లేనివార్తలు పుట్టించి ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదు. ఇతరులు ఏమైనా గొప్ప కార్యములు చేస్తుంటే కొందరు విమర్శిస్తుంటారు. చేతగానివారికే మాటలెక్కువ. అట్టివన్నియు శిక్షార్హములని గ్రహించి మానుకోవాలి. ఇతరులు నీ కంటే యోగ్యులని ఎంచాలి. ఎక్కడ అహంకారముంటే అక్కడ అసమాధానము అశాంతి ఉంటాయి. కాబట్టి అహంకారదృష్టి కలిగి గర్వించకుండ యథార్థ ప్రవర్తన కలిగియున్నప్పుడు దేవుడు నీకు తోడుగా ఉంటాడు. అట్టివారికి చీకటిలో కూడ వెలుగు పుడుతుంది. యేసు ప్రభువు ఎక్కడా అహంకారముగా ప్రవర్తించలేదు. ఆయనలో తగ్గింపు, దీనమనస్సు, వినయము, విధేయత చూడగలము. అలాంటి స్వభావమే విశ్వాసులు కలిగియుండాలి. అహంకారము వెంబడి అవమానము కలుగుతుంది. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు తన కృపనిస్తాడు. కాబట్టి అహంకారమును విడిచిపెట్టాలి.

**'అహంకారము వెంబడి అవమానము వచ్చును.'**
– సామెతలు 11:2

**'దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.'** – 1పేతురు 5:5

**'అహంకార దృష్టియు గర్వ హృదయమును భక్తిహీనుల క్షేమమును పాపయుక్తములు.'**
– సామెతలు 21:4

అహంకారగుణము గలవానికంటే శాంతగుణము గలవాడు శ్రేష్ఠుడు గనుక అహంకారమును తొలగించుకొని శాంతగుణము కలిగియుండాలి. సాధువైనట్టి మృదువైనట్టియునైన గుణము కలిగియుండాలి. దేవుని బిడ్డలు జ్ఞానయుక్తముగా వివేచన గలిగి నడుచుకోవాలి. నీ అడుగు ఇరుకున పడకుండ, నీవు శోధనలో పడిపోకుండ, క్రూరమైన కార్యములు చేయకుండ దేవుని వాక్యపు వెలుగులో నడవాలి. అనుదిన జీవితములో మన ప్రభువైన యేసుక్రీస్తును మాదిరిగా పెట్టుకొని ఆయనను పోలి జీవించాలి.

**'పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును.'** – సామెతలు 16:18

అహంకారము నీలో ప్రవేశిస్తే నీ పతనము ఆరంభము అయినట్టే అని వాక్యము హెచ్చరిస్తుంది. నాశనమునకు ముందు గర్వము, అహంకారము వెంబడి అవమానము, పడిపోవుటకు ముందు అహంకారము గల మనస్సు నడుస్తుంది.

**'– అహంకారులై యుండకుడని అహంకారులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను. కొమ్ము ఎత్తకుడి, ఎత్తుగా కొమ్ము ఎత్తకుడి, పొగరుపట్టిన మాటలాడకుడి అని భక్తిహీనులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను.'** – కీర్తనలు 75:4,5

అహంకారులై యుండవద్దని, పొగరుపట్టిన మాటలు మాట్లాడవద్దని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు. నీవు అహంకారముతో గర్విస్తే దేవుడు నీ కొమ్ములు విరిచేస్తాడు జాగ్రత్త! యెహోవాయందు భయభక్తులుగలవారు చెడుతనమును అసహ్యించుకుంటారు.

**'యెహోవాయందు భయభక్తులు గలిగియుండుట చెడుతనము నసహ్యించుకొనుటయే. గర్వము అహంకారము దుర్మార్గత కుటిలమైన మాటలు నాకు అసహ్యములు.'** – సామెతలు 8:13

దేవుడు అసహ్యించుకొనే గర్వము, అహంకారము, దుర్మార్గత, కుటిలమైన మాటలు తొలగించుకోవాలి. సాత్వికమైన నాలుక జీవవృక్షము.

**'తమ పొరుగువారిని చాటున దూషించువారిని నేను సంహరించెదను. అహంకారదృష్టిగలవారిని గర్వించిన హృదయము గలవారిని నేను సహింపను.'** – కీర్తనలు 101:5

అహంకార దృష్టిగలవారిని దేవుడు సహింపనంటున్నాడు. అహంకారులకు ధైర్యము లేక వెనుక మాట్లాడుతారు. ఇతరుల మీద కొండెములు చెపుతు పొరుగువారిని చాటున దూషిస్తూ దేవునికి విరోధముగా మాట్లాడేవారిని దేవుడు సంహరిస్తాడని వాక్యము బోధిస్తుంది. అహంకారులు ఇతరులను గొయ్యి త్రవ్వాలని ప్రయత్నిస్తారు గాని వారే ఆ గోతిలో పడిపోతారు. హామాను – మొర్దెకై తనకు నమస్కరించలేదన్న అహంకారంతో మొర్దెకైను చంపాలని ఉరికొయ్యను సిద్ధపరచాడు గాని తానే ఉరితీయబడ్డాడు. దేవుడు నీతి న్యాయములుగలవాడు. ఆయన చేతిలో త్రాసుగలవాడు. ఎవరిని శిక్షించాలో, ఎవరిని పైకి లేవనెత్తాలో ఆయనకు బాగుగా తెలుసు. కాబట్టి అహంకారముగల మనస్సును గర్వహృదయమును నీలో నుండి తొలగించుకోవాలి. పొగరుపట్టిన మాటలు మాట్లాడకుండ జాగ్రత్తగా ఉండాలి. ఇతరులను విమర్శించడము, కీడు చేయడము, వ్రేలుపెట్టి చూపి తిరస్కరించడము, చాటున దూషించడము వంటివి మానుకోవాలి. యెహోవాయందు భయభక్తులు కలిగి చెడుతనమును విడిచిపెట్టాలి.

## తెలుసుకుందాం!



స్త్రీలు గర్భంతో ఉన్నప్పుడు మతిమరుపు ఎక్కువగా ఉంటుంది. అదీ కడుపులో ఉన్నది అమ్మాయి అయితే అబ్బాయి ఉన్నప్పటి కంటే ఇంకాస్త ఎక్కువగా మరిచిపోతుంటారు.



గ్రహణ సమయంలో మాత్రమే కనబడే సూర్యుడి కరోనా తొలిసారి టెలిస్కోప్‌కి చిక్కింది. సూర్యుడి ధ్రువాలు స్పష్టంగా కనబడే ఈ చిత్రాన్ని జపాన్‌కి చెందిన ఎక్స్‌రే టెలిస్కోప్ హినోడే పట్టుకుంది.



ఎస్ఎంఎస్ వేగంగా టైప్ చేసే వాళ్లు చాలా చురుకుగా ఉంటారట. టెక్స్ట్ కంపోజింగ్ వేగాన్ని బట్టి మెదడు ఎంత వేగంగా పనిచేస్తుందనే విషయం అంచనా వేయవచ్చు అంటున్నారు పరిశోధకులు.

**మనిషి చనిపోయినా తల వెంట్రుకలు, గోళ్లు పెరుగుదల ఆగిపోదు. అది నిరంతర ప్రక్రియ.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-30 జూన్ 2017



కరుణాకర్ సుగ్గుణ పరిశుద్ధ గ్రంథాన్ని విమర్శిస్తూ రాసిన 'బైబిల్ దేవుని నిజస్వరూప స్వభావాలు' పుస్తకంలో సంధించిన ప్రతి ప్రశ్నను లేఖనానుసారం త్రిప్పికొట్టడానికి సిద్ధమవుతున్న సేవకుల్లో ఒకరు – రేచల్ అలీస్ ఫిల్‌బర్ట్!

క్రీస్తునందు సహోదరి రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్ గారు తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాల్లో సేవలందిస్తున్నారు. విమర్శనా పుస్తకంలో ప్రశ్నించిన వాటికి ఒక్కోదానికి వీలునుబట్టి జవాబులు ఇస్తానన్నారు. విమర్శలు.. వాటి జవాబులు జూలై పేపరు నుంచి ఇవ్వనున్నాం. అందుకు సంబంధించిన వాటికి జవాబులు పంపే సౌలభ్యం మీకూ ఉంది. – ఎడిటర్




**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్** 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
**వాక్యాన్వేషణ**
కార్యక్రమాన్ని చూడండి!



**GOOD NEWS**
**For those who wants to study MBBS (MD) in Abroad**
**Course :** 5 1/2 Years
**University tuition fee:** Rs.17,30,000
(can be paid on installments)
**Admission Letters, visa, medical, embassy, ministry of external affairs documentation works and Flight Ticket:** Rs. 1,00,000
*Scholarship will be given for merit students.*
Consultancy service charges Rs. 50,000 only
Please contact for immediate Admission and more details:
**+91 9866 060 731, 9963700488, 7680866877**
ADVT.


# ఫిబా రేడియో – సేవకుల సదస్సు

విశాఖపట్నం : బిషప్ ఎం.ఎ.పాల్ నాయకత్వంలో ఫిబా రేడియోవారు స్థానిక క్రైస్ట్‌చర్చ్‌లో సేవకుల సదస్సు జరిపారు. వారు చేస్తున్న సేవలు, అందుకు క్రైస్తవ సంఘాలు సహకరిస్తున్న విధానాన్ని సంస్థకు చెందిన ప్రసాద్ వివరించారు. అలాగే మరింత సహాయ సహకారాలందించమనీ కోరారు. అందుకు సంబంధించిన చిత్రాలే ఇవి..




కార్యక్రమంలో ఫిబా వారి సేవలను గురించి మాట్లాడుతున్న దేవప్రసాద్. (ఇన్‌సెట్‌లో బిషప్ ఎం.ఎ.పాల్)



# మతాచారాలొద్దు : శామ్యూల్ పట్టా



లెంట్ డేస్ అంటూ 40 దినాల ఉపవాసం చేస్తున్నవారందరు మతాచారాలను పాటించేవారే. అది వెర్రితనమే. దేవుడు మనకోసం చేసినవన్నీ మనం చేస్తామనుట వెర్రితనం. ఆయన చేయాల్సింది చేసి, మనల్ని రక్షించారు. ఆ రక్షణలో ఆనందంగా ఉంటూ దేవుని కార్యాలు చేయాలి. 40 రోజులు మాంసం మానివేసాం అన్నది తప్పు. మాంసం మనం తినడానికి దేవుడిచ్చింది. ఉపవాసం చేసినా, ఏం చేసినా దేవుని మహిమపర్చే విధంగా ఉండాలి. మతాచారాలను చూపేదిగా ఉండరాదు. క్రీ.శ.3 లేక 4వ, శతాబ్దంలో ఈ లెంట్ డేస్ అనేది మతాచారంగా ప్రవేశపెట్టబడిందన్నారు సామ్యూల్ ఆర్.పట్టా ఓ టివి చానల్ ప్రసంగంలో!




**వంట మనిషి (కుక్) కావలెను**
విజయనగరం జిల్లా ఎస్.కోట దరినున్న చారిటబుల్ క్రిస్టియన్ ఆర్గనైజేషన్‌లో
సుమారు 25 మందికి వంటచేయుటకు కుక్ కావలెను.
ఆడ, మగ లేక ఫ్యామిలీ అయినా పర్వాలేదు.
వసతి క్యాంపస్‌లోనే ఉచితంగా కల్పించబడును
సంప్రదించండి : సాయంత్రం 4గం॥ నుంచి 6గం॥ వరకు 9502133318
లేదా
ఉదయం 8గం॥ నుంచి సాయంత్రం 6గం॥వరకు 7989592266




Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.